RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 272 పేజీలు - 08 గురువారం 27 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

పెట్టుబడులను ఆకర్షించేలా

## ఇన్వెస్ట్ తెలంగాణ

నిపుణులతో కమిటీల ఏర్పాటు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



2లో

## కెఎన్ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

- మంత్రి వాకిటి శ్రీహరికి సీఎం అభినందనలు



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ప్రపంచంలోనే అత్యున్నత పని తీరు కలిగిన క్రీడలకు ప్రముఖ సంస్థల్లో ఒకటైన కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ (కెఎన్ఎస్ యూ) తో ఎంఓయూ కుదుర్చుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గతంలో తన దక్షిణ కొరియా పర్యటనలో కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ అధ్యక్షులు మూన్ వోన్–జే తో సహ ఉన్నత ప్రతినిధి బృందాన్ని కలిశానని గుర్తు చేశారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, కెఎన్ ఎస్ యూమధ్య భాగస్వామ్యం కోసం తాము వివరంగా చర్చించినట్టు తెలిపారు. ఈ భాగస్వామ్యం ఇప్పుడు కేవలం ఒక ఎంఓయూ కంటే ఎక్కువ. ఇది తెలంగాణ క్రీడా ప్రతిభకు, అథ్లెట్ శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, మిగతా2లో...



2లో

## నేపాల్‌లో ఆకస్మిక వరదలు

- వరదల్లో వందలాది మంది గల్లంతు
- అందులో 105 మంది భీరతీయులున్నట్లు అంచనా
- టిబెట్‌లో భారీ వర్షాలతో ఉప్పొంగిన కోశీనది
- బురదమయంగా మారిన కొండతీర ప్రాంతం

## ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

- భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ
- మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు
- సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త , ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల మిగతా2లో...

## ఇందిరమ్మ ఇండ్లు.. ఫైనల్ బిల్లులను మేమే చెల్లిస్తాం: పొంగులేటి



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం నుంచి మిగతా2లో...

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఆగివున్న లారీని

ఢీకొన్న ట్రావెల్ బస్సు

ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణంమృతులంతా ఎపికి చెందిన వారిగా గుర్తింపు - ఘటనపై తీవ్ర దిగ్బ్రాంతి

వ్యక్తం చేసిన సిఎం రేవంత్

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...



2లో



2లో

## వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

- సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర
- అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జనార్

## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

- కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి
- గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26: నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపుని చ్చారు. మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడు తూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు మిగతా2లో...



## అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

చెట్టును ఢీకొన్న కారు....ముగ్గరు దుర్మరణం

నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26:అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు కుటుంబసభ్యులకు మిగతా2లో...

## 22ఎను వెంటనే తొలగించాలి

లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం

భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ

రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ

బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు



2లో

# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

**తొలి అక్షరం/ఖాట్మండు ఆగస్టు 26:** నేపాల్‌లో మెరుపు వరదలు భీభత్సం సృష్టించడంతో భారీగా ఆస్తి, ప్రాణనష్టం జరిగింది. ఈ ఘటనలో కనీసం 95 మంది మృతి చెందినట్టు నిర్ధారణ కాగా, 400 మందికి పైగా గల్లంతయ్యారు. వీరిలో కనీసం 133 మంది భారతీయులున్నారు. అనేక భవనాలు, వాహనాలు, ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. బురదలో ఇంకా అనేక మంది కూరుకుపోయినట్టు అంచనా వేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే, భూకంపం, ఆపై కొండచరియలు విరిగిపడటంతోనే భోటెకోశీ నది ప్రళయానికి కారణమని నేపాల్ విదేశాంగ శాఖ శిశిర్ ఖనాల్ వెల్లడించింది. ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో భూకంపం వచ్చిందని, దాంతో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయని చెప్పారు. నదీ ప్రవాహానికి కొండచరియలు అడ్డుపడటం ఆకస్మిక వరదలకు కారణమైనట్టు తెలుస్తోందని చెప్పారు. అధికారుల సమాచారం ప్రకారం, బుధవారం ఉదయం 9 గంటల సమయంలో టిబెట్ వైపు నుంచి వచ్చిన ఉధృతి భోటేకోశి నదిలోకి చేరింది. దీంతో టిమురే, స్యాప్రు బేస్ ప్రాంతాలు తీవ్రంగా ప్రబావితమయ్యాయి. గ్యిరాంగ్ సరిహద్దు క్రాసింగ్ సమీపంలోని టిబెట్ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా, మరికొందరు గల్లయంతయ్యారని చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్హువా వార్త సంస్థ తెలిపింది. నేపాల్–టిబెట్ సరిహద్దుకు చైనా వైపు ఏర్పాటు చేసిన భద్రతా కమెరాల్లో భారీగా రాళ్లు, నీటితో కూడిన వరద ప్రవాహం ఈ ప్రాంతాన్ని ముంచెత్తడానికి కొన్ని క్షణాల ముందు ప్రజలు పరుగులు తీస్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. అనంతరం ఆ వరద భవానాలు, వాహనాలను ధ్వంసం చేసిన పలువురు ప్రాణాలను బలిగొంది. కొండ చరియలు విరిగిపడడానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియనప్పటికీ.. జర్మన్ రీసెర్ట్ సెంటర్ ఫర్ జియోసైన్స్ (జీఎఫ్‌జడ్) ఆసక్తికరమైన విషయం వెల్లడించింది. భద్రతా కెమెరాలో దృశ్యాలు కనిపించిన సమయానికి సుమారు ఏడు నిమిషాలకు ముందు 4.4 తీవ్రతో భూమి కంపించినట్టు జీఎఫ్‌జడ్ తెలిపింది. భూకంపం అనంతరం కొండచరియలు విరిగిపడటం, టిబెట్ నుంచి వచ్చిన ఉధృతి భోటెకోశి నదిలోకి చేరడంతో నేపాల్‌లో భారీ విలయం సంభవించిందని చెబుతున్నారు. మెరుపు వరదలకు సంబంధించి ముందస్తు వార్నింగ్ ఇవ్వడంలో చైనా విఫలమైందనే ఆరోపణలు నేపాల్‌లో వినిపిస్తున్నాయి.

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ వ్యాఖ్యలు చేసింది. ఎ-లాన్-బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వెను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ ,

జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# 22ఎను వెంటనే తొలగించాలి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26:** కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22–ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమిషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22–ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22–ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22–ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్‌ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది.

కేపీహెచ్‌బీ ఎస్‌ఆర్‌ఎస్‌ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరా బాద్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్‌రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసి పోయిందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు.

# వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26:** హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాల ని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొ దట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజినీరింగ్' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని కెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ మీదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు. ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్‌లో మొబైల్ ఎఓఇఎ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి' అని సీపీ సూచించారు.

# అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం మూడు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మూడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మూడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26:** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వార కుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాల య్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

# పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్ట్ తెలంగాణ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 26:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026–ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్‌ను పెట్టుబడులను ఆకర్షించేలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. హైదరాబా ద్‌లోని మహాత్మా జోతిబా ఫూలే ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల, ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని భట్టి సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవాలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగా హన ఒప్పం దాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగిం చాలన్నారు. డిసెంబర్‌లో జరిగే సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్‌షో లు నిర్వహించి పెట్టుబడిదారులను ఆకర్షించాలని చెప్పారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహిం చాలనీ, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను సయమపాలన ప్రకారం పూర్తి చేయాలని భట్టి స్పష్టం చేశారు.

# కెఎన్‌ఎస్ యూతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఎంఓయూ

(మొదటి పేజీ తరువాయి)

హై–పెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ లో ప్రపంచ ఉత్తమ విధానాలకు మధ్య ఒక వారధి అని ఆయన పేర్కొన్నారు.కెఎన్‌ఎస్ యూలో శిక్షణ పొందిన అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్ లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాలలో 16 పతకాలను అందించారు. అలాంటి శ్రేష్టమైన సంస్కృతిని తెలంగాణకు తీసుకురావాలని తాము కోరుకున్నట్టు ఆయన తెలిపారు. అలాంటి కార్యక్రమాన్ని ముందుకు నడిపించి, మన యువ అథ్లెట్లు ప్రపంచ క్రీడా శ్రేష్టత నుంచి నేర్చుకునేందుకు కొత్త మార్గాలను తెరిచిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులకు, స్పోర్ట్స్ యూనివర్సిటీకి అభినందనలు తెలిపారు. దీంతో మన గ్రామాలు, పట్టణాల నుండి ఒలింపిక్ పోడియం వరకు తెలంగాణ ఈ ప్రయాణానికి సిద్ధమవుతోందని చెప్పారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు చూస్తున్న తరుణంలో, తెలంగాణ సిద్ధంగా ఉండాలని నిశ్చయించుకుందని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు.. ఫైనల్ బిల్లులను మేమే చెల్లిస్తాం: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలో, రెండు వారాల క్రితం పార్లమెంట్ సభ్యులతో కలిసి తాను స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశానని మంత్రి పొంగులేటి తెలిపారు.

అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని ఆశ పెట్టుకుని పేద ప్రజలను ఇంకా ఎన్నాళ్లు ఇబ్బంది పెట్టాలని ఆయన ప్రశ్నించారు.

ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు చివరి బిల్లు కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

మార్చి 31వ తేదీ వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం జమ అవుతాయని ఆయన తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా నిధులు చెల్లిస్తామన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

# ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు-26: ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన, సమర్థవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్,కవిరాజ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం (ASK) ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు, బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను UIDAI మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు.కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అందుబాటులోకి, సమర్థవంతంగా, సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, UIDAI హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం. భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్ కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల...

**రఘునాథపాలెం మండలం జింకలతాండలో**
**13 ఎకరాల్లో గురుకుల పాఠశాల**
**నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత సీట్లు**
**స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి**



తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు- 26: గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు. విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు. తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని, స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమాచారి మృతి చాలా బాధాకరం: దైద రవీందర్



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26: కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామానికి చెందిన దాసోజు కృష్ణమాచారి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వాళ్ళ కుటుంబాన్ని ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఈ కార్యక్రమంలో కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు భయ్యా అంజయ్య యాదవ్, బొల్లెపల్లి అంజయ్, బీరవోలు ఉపేందర్ రెడ్డి, మోదుగు సీతారామరెడ్డి, మోదుగు సంతోష్ రెడ్డి,ఆరువ శీను, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి...

**గణేష్ నిమజ్జనం సందర్భంగా**
**పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి**
**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**
**నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలి**
**కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్, తీర్థాల వద్ద గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**



తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు- 26: ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

**నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి**

గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ మోకుల శిక్షణ



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26: రామన్నపేట పట్టణంలో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య సేఫ్టీ మోకులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులను ఉపయోగించే విధానం, వృత్తిలో ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం (ట్రైనింగ్) నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. కాటమయ్య సేఫ్టీ మోకులు కార్మికులకు వృత్తిపరమైన ప్రమాదాలను తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టి, సేఫ్టీ పరికరాలను ప్రతి కార్మికుడికి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్ ఎస్సై శంకర్ శివకృష్ణ కానిస్టేబుల్ కృష్ణ బీసీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ వెంకన్న యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి భావనలపల్లి బాలరాజు రామన్నపేట మండల అధ్యక్షుడుకునూరు మల్లేశం కాసాని సత్తయ్య సైదులు పొడిచేటి వీరయ్య తండు శివశంకర్ సొసైటీ అధ్యక్షులు బైరు శంకరయ్య ఎర్ర వెంకటేశం అంతటి దశరథ గుండాల యాదయ్య జహంగీర్ మల్లేశం అశోకు గోపగోని ధర్మరాజు కార్మికులు, సంబంధిత అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గర్దాసు విక్రమ్



తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26:రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో ఇటీవలే అకాల మరణం చెందిన పల్లపు అశోక్ మాతృమూర్తి పల్లపు భారతమ్మ దశదిన కర్మ లో పాల్గొని వారికి నివాళులు అర్పించిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జాక్ రాష్ట్ర కార్యదర్శి గర్ధాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలోవార్డ్ సభ్యులు వడ్లకొండ లక్ష్మి మల్లేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోదాస్ లక్ష్మి నారాయణ,చేనేత సహకారసంఘము చైర్మన్ రవ్వ నర్సింహా, రాస వెంకటేష్, నక్క వెంకటేష్,పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,మాజీ వార్డ్ సభ్యులు ఈర్లపల్లి రమేష్, నిమ్మగడ్డ పద్మారావ్,పగుడాల నరేందర్,చిన్నపాక సురేష్, కాటేపల్లి మహేష్, మేకల నరేందర్,పల్లపు లింగస్వామి,మర్రి శంకర్,పల్లపు శ్రీను,నాగు రాంప్రసాద్,మాధం నగేష్,వెలిమినేటి నరేష్, బోనగిరి మధు, బోనగిరి మహేష్,వడ్లకొండ కిరణ్,గర్ధాస్ సాయి,వడ్లకొండ చింటూ,పల్లపు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండలోని అంగడి స్థలంలో మొక్కలు నాటిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్







తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26: వరంగల్ జిల్లా నెక్కొండ లోని సంత నిర్వహించే అంగడి స్థలంలో వనమహోత్సవం ఉత్సవాలను పురస్కరించుకుని నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ , ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మరియు గ్రామ కార్యదర్శితో కలిసి మొక్కలను నాటారు. సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి చెట్లు గామారి ఎంతోమందికి నీడనిస్తాయని, వర్షాలకు మూలాధారంగా ఉంటాయని, జీవరాశికంతటికి చెట్లు అనేక విధాలుగా ఉపయోగపడతాయని, వాతావరణశీ కాలుష్య రహితంగా ఉండేటట్లు చేసేవి చెట్లేనని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం తప్పనిసరి అవసరం అన్నారు. చెట్లను విరివిగా పెంచి భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవి, కందిక ఉమా వెంకన్న, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, మహమ్మద్ అమీర్, చల్లా విష్ణురెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, దేవనబోయిన విజేందర్, రామారపు శిరీష రాము, కక్కెర్ల విజయ ఐలయ్య, ముద్ర బోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బందిలి ఇతరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లం పట్టిక అమ్మితే కఠిన చర్యలు



**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 25:** నెల్లికుదురు మండలం హనుమన్ నగర్ తండ గ్రామ శివారు భూక్యా ధాన్య తండాలో దగ్గర పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా నల్ల బెల్లం పట్టిక పట్టుకోవడం జరిగింది. భుక్య రాజేందర్ తండ్రి హరి సింగ్ 38 సంవత్సరాలు, డ్రైవరు భూక్య దాన్యతండ అయిన తండా ఇంటి వద్ద తనిఖీ చేస్తుండగా అతని ఇంటిముందు కారులో ఐదు బస్తాల నల్ల బెల్లం 20 కేజీల పట్టిక ఐదు లీటర్ల గుడుంబా, వీటి అన్నిటి విలువ దాదాపు 30 వేల రూపాయలు ఉంటుంది. వాటిని స్వాధీనం చేసుకొని విషయం పైన భూక్య రాజేందర్ మరియు అతనికి నల్ల బెల్లం పట్టిక అమ్మిన గుగులోతున్న నగేష్, తండ్రి శ్రీను గ్రామం జామ తండా వీరి ఇద్దరి పైన కేసు నమోదు చేయడం జరిగింది. ఒకరిని అరెస్టు చేయగా ఇంకొకరు పరారీలో ఉన్నట్లు నెల్లికుదురు ఎస్సై కరుణాకర్ చెప్పడం జరిగింది. ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ నల్లబెల్లం పట్టిక ఎవరైనా అమ్మినచో వారి పైన కఠిన చర్యలు ఉంటాయని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నెల్లికుదురు ఎస్సై కరుణాకర్ చెప్పడం జరిగింది.


# మహమ్మద్ ప్రవక్త బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం

### - జహంగీర్ పీర్ దర్గాలో మిలాద్ ఉన్ నబీ ప్రత్యేక ప్రార్థనలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ప్రసిద్ధ జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ముస్లిం మత పెద్దలతో కలిసి దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ప్రార్థించారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన కరుణ, దయ, ప్రేమ, శాంతి, సోదరభావం సర్వమానవాళికి ఎల్లప్పుడూ ఆదర్శనీయమని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్‌రాజు, రషీద్, నవాజ్, డీలర్ కుమార్, శివచారి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి నేతన్నకూ 'నేతన్నల సేవలో' ఆర్థిక సాయం



**తొలి అక్షరం/పెనుకొండ, ఆగస్టు 26: –** మగ్గం నేసే ప్రతి అర్హుడైన నేతన్నకు 'నేతన్నల సేవలో' పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందజేస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామని, కొత్తగా 36,617 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఈ నెలాఖరు వరకు అర్హుల గుర్తింపు పూర్తి చేసి, అనంతరం రెండో విడతలో మిగిలిన అర్హుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని వెల్లడించారు. నేతన్నలకు 365 రోజులూ ఉపాధి కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం కింద 51,952 మంది లబ్ధి పొందుతున్నారని, 86 వేల మంది నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందుతున్నాయని చెప్పారు. ధర్మవరంలో రూ.38 కోట్లతో మెగా చేనేత క్లస్టర్, మంగళగిరిలో చేనేత పార్కుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చిన్న క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 'నేతన్నల సేవలో' పథకంపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, అర్హులైన ప్రతి నేతన్నకూ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# బంజారు పల్లి గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### - కార్యక్రమంలో పాల్గొన్న బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్.




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన బంజరుపల్లి సర్పంచ్ నెక్కొండ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో "స్మార్ట్ రేషన్ కార్డుల" పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బంజరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమేష్ రాథోడ్ తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకునే అవకాశం కలుగుతుందని, గతంలో వేలిముద్ర సరిగా రాకపోవడం, ఓటీపీ ఇబ్బందులు లను దృష్టిలో ఉంచుకొని ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ దుకాణాలలో రేషన్ సరుకులు తీసుకోవచ్చని పేర్కొన్నారు., ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, కార్యదర్శి రాధిక జనగాం వెంకటేశ్వర్లు శ్రీనివాస్ సంఘాన్ని సతీష్ రామన్న రాజు భాస్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్,తహసిల్దార్, మార్కెట్ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ముందున్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో "స్మార్ట్ రేషన్ కార్డుల" పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నెక్కొండ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తహసిల్దార్ రాజకుమార్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రావణి,సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తో కలిసి తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకునే అవకాశం కలుగుతుందని, గతంలో వేలిముద్ర సరిగా రాకపోవడం, ఓటీపీ ఇబ్బందులు లను దృష్టిలో ఉంచుకొని ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ దుకాణాలలో రేషన్ సరుకులు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టి ఓ రవి , రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేందర్ , నెక్కొండ తండా సర్పంచ్ బానోత్ రవి, జి పి ఓ రాధిక, వార్డు సభ్యులు యాట శ్రావణి, కందిక ఉమా, సొసైటీ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నాయకులు నేతుల సారంగపాణి యాదవ్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, తాళ్లపల్లి భాస్కర్, పొట్లపల్లి వీరస్వామి, డీలర్లు జమన్ జ్యోతి శాంత, ఇదునూరి రవి, సిబ్బంది ప్రసాద్, రాధిక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాని గార్డెన్స్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కఠ్ర చెన్నారెడ్డి –సుకన్య ల కుమారుడు నాగరాజు రెడ్డి –లాస్య రెడ్డి ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బక్కి అశోక్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, పెద్దకొర్పోల్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బీమన్నా,పోరండ్ల రాంచంద్రు,బొడ్డుపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని గిరిజన వసతి గృహంలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ పాల్గొని వార్డెన్ కుమారస్వామి తో కలిసి, మొక్కలను నాటారు సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని తెలిపారు. విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ మరియు భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు". ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. మొక్క నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం, పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం" అని విద్యార్థులు నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యాసం లావణ్య, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి,ఆగస్టు–26:** బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. జూన్, 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల పనితీరును సమీక్షించడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీమరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు, ప్రాధాన్యతా రంగాలు ఎంఎస్ఎంఈ, గృహనిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు, ప్రభుత్వ రాయితీ పథకాలు పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ రుణాల లక్ష్యాలు, సాధించిన ప్రగతిని బ్యాంకుల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ దరఖాస్తులను వెంటనే అర్హులైన రైతులకు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించి ఎన్పీఏ తగ్గించే దిశగా బ్యాంకర్లు, డీఆర్డీఏ, మెప్మా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ హెచ్ జీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, మెప్మా పీడీ నళిని, డీపీఎం అంజనేయులు, ఆర్బీఐ ఎల్డీఓ వెన్న శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం సుజిత్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్

### ● హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి.. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి: సీఐ మన్మథ కుమార్



**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 26:** రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం లింగోజిగూడెం గ్రామ పరిధిలోని శ్రీనిధి కంపెనీ సమీపంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ కుమార్ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించడంతో పాటు విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి వాహనదారుడు తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సీఐ మన్మథ కుమార్ కోరారు.

# చంద్రుగొండ గ్రామపంచాయతీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### ● కార్యక్రమంలో చంద్రుగొండ సర్పంచ్ భక్కి కవిత -అశోక్.




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామపంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్ బక్కి కవిత –అశోక్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో "స్మార్ట్ రేషన్ కార్డుల" పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బక్కి కవిత –అశోక్ తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ తీసుకునే అవకాశం కలుగుతుందని, గతంలో వేలిముద్ర సరిగా రాకపోవడం, ఓటీపీ ఇబ్బందులు లను దృష్టిలో ఉంచుకొని ఈ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ దుకాణాలలో రేషన్ సరుకులు తీసుకోవచ్చని పేర్కొన్నారు., ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమ్మల చిన్నారి బక్కి రాజశేఖర్, అజయ్, బెజ్జం ప్రసన్న. ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు మామిళ్ళ కవిత మాజీ సర్పంచ్ చిలివేరు ముత్తయ్య గోక నాగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో 'రవి' కాంతులు..

**అంజన్న రాజకీయ వారసుడిగా "రవీందర్ యాదవ్"..**

**బీఆర్ఎస్ నేతలను వెంట తిప్పుకుంటూ చురుకుగా కార్యక్రమాలు..**

**యువనేత వై. రవీందర్ యాదవ్ కొత్త రాజకీయ సమీకరణ..**

**ఊహించని రాజకీయ ట్విస్టుకు శ్రీకారాలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** రాజకీయం.. ఇది ఎప్పుడు ఎలా మారుతుందో తెలియదు.. నాయకుడిగా ఎవరు ఎదుగుతారో.. ఎవరు ఎటువైపు కదులుతారో అర్థం కాదు.. కానీ షాద్ నగర్ బీఆర్ఎస్ లో మాత్రం ఒకటి స్పష్టంగా కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పెద్ద కుమారుడు రవీందర్ యాదవ్ రాజకీయంగా "యాక్టివ్" గా మారిపోయారు.. బీఆర్ఎస్ వర్గాలను ఉత్సాహపరుస్తూ చురుకుగా ముందుకు సాగుతున్నారు. ఎల్లప్పుడూ వివాదాలకు దూరంగా ఉంటూ ఆచితూచి నిరంతరం అడుగులు వేస్తూ గత పాలన అనుభవంతో ముందుకు సాగుతూ రాజకీయంగా ఒక నూతన ఒరవడిని సృష్టించబోతున్నారు. ఈ మధ్యకాలంలో నియోజకవర్గంలో రవీందర్ యాదవ్ అలియాస్ రవన్న రాజకీయ పర్యటనలు విమర్శకులను సైతం ఆలోచింపజేస్తున్నాయి. ఇటీవల కాలంలో మరోవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా బిఆర్ఎస్ పార్టీలో అంజయ్య యాదవ్ నే ప్రధాన ప్రత్యర్థిగా భావించడం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మధ్యకాలంలో యాదవ సామాజిక వర్గం పార్టీలకు అతీతంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వగృహానికి వెళ్లి సామాజిక సమావేశానికి హాజరు కావడం కూడా రాజకీయంగా వారికి ఉన్న పట్టు గురించి తెలియజేస్తుంది. అలాగే స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సైతం తన కోడలు రాణి వివాహానికి ఇంటికి వెళ్లి మరి పత్రిక ఇచ్చి స్వయంగా ఆహ్వానించడం ప్రస్తుతం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందనీ చెప్పవచ్చు. ఈ పత్రిక ఇచ్చిన వైనం మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఇంటి గడప తొక్కిన వీర్లపల్లి శంకర్ రాజకీయ ధైర్యంతో ఎవరి రాజకీయ పలుకుబడి ఏమిటో చెప్పకనే చెబుతుందని రాజకీయాల్లో ఒక పెను సంచలనంగా మారుతుంది. ఎమ్మెల్యే నేటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎంతో పెద్దమనసుతో మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం మంచి మార్పుకు కారణమని కొందరు అంటుండగా కాంగ్రెస్ పార్టీలో మాత్రం ప్రత్యర్థి ఇంటి గడప తొక్కడం కొంత ఇబ్బందికర పరిస్థితి గానే చెప్పవచ్చు. అదే బిఆర్ఎస్ పార్టీలో మాత్రం ఫుల్ జోష్ నెలకొంది. ముఖ్యంగా యువనేత రవీందర్ యాదవ్ అంజన్న రాజకీయ వారసుడిగా లైన్ క్లియర్ అవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఒక్కసారి మారుతున్న తాజా రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే.. **నిన్నటి కథ..** రాజకీయాల్లో తూక్యా.. మైక్యా... అంటూ నిన్నటిదాకా తిట్టుకున్న కాంగ్రెస్ – బీఆర్ఎస్ రాజకీయాలు మనకు తెలిసిందే. ప్రస్తుతం ఈ వాతావరణంలో చాలా వరకు మార్పు కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రాజకీయంగా కుమారుడిని తెరమీదికి తెచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు రవీందర్ యాదవ్ కూడా పదేళ్లపాటు తండ్రికి అన్ని విధాల అండగా ఉండి పాలనలో తన భాగస్వామ్యాన్ని అందించడంతో పాటు రెండవసారి తన తండ్రి గెలుపుకు కారణమయ్యారు. ఓటమి తర్వాత కూడా నిరంతరం యాక్టివ్ గా ఉంటూ కార్యకర్తలను వదులుకోకుండా గ్రామాలు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్టంగా ఉండేలా కృషి చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వర్గం ప్రత్యేకంగా ఏర్పడడం పార్టీకి కొంత శరాఘాతంగా మారినప్పటికీ ఆ లోటును పూడ్చి పార్టీకి జవసత్వాలు అందించే




దిశగా రవి అడుగులు వేస్తున్నారు. దీనికి తోడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా రవీందర్ యాదవ్ నే తన ప్రత్యర్థిగా భావిస్తున్నారని స్పష్టమవుతుంది. ఎన్నడూ అంజయ్య యాదవ్ ఇంటి గడప కూడా తొక్కని వీర్లపల్లి శంకర్ స్వయంగా వెళ్లి అతడిని వివాహానికి ఆహ్వానించడం ప్రత్యర్థులకు మింగుడు పడనిదిగా మారింది. ఇంత శత్రుత్వం ఉన్న అది రాజకీయాలకే పరిమితం అని, మంచి, చెడు సమయాలలో ఒకరికి ఒకరు కలిసి ఉండాలని సంకేతాన్ని ఈ ఇరువురు నాయకులు ఇవ్వడం రాజకీయ పెను మార్పులకు ఊతాన్ని ఇస్తున్న అంశం. ప్రస్తుతం రాజకీయాలకు ఇలాంటి మార్పులే కావాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. **ఇదేంటి.. ఇలా జరిగింది..** నిన్న మొన్నటి దాకా రాజకీయ శత్రువులుగా ఉన్న కాంగ్రెస్–బీఆర్ఎస్ వర్గాలలో మాత్రమే కాదు.. ప్రత్యర్థులలో కూడా రాజకీయంగా ఇద్దరు ఇద్దరే అనిపించుకున్న ఎమ్మెల్యే శంకర్, రవీందర్ యాదవుల కలయిక ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఒకవైపు ఇప్పటికే బీఆర్ఎస్ లో నవీన్ రెడ్డి వర్గం రూపంలో రాజకీయ కుంపటి ఉంది. ఇలాంటి దశలో ఎమ్మెల్యే రవీందర్ యాదవ్ కి ప్రాధాన్యతనివ్వడం చర్చకు దారి తీస్తుంది. మరోవైపు బిజెపి నాయకులకు కూడా ఇది మింగుడు పడడం లేదు. దశాబ్దాలుగా షాద్ నగర్ నియోజకవర్గంలో తమ సత్తా చాటాలని ప్రయత్నిస్తున్నా .. బిజెపి నాయకులు మారినా రాజకీయ సీన్లతో ఎలా ముందుకు వెళ్లాలో అర్థంకాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. రవీందర్ యాదవ్ కూడా రాజకీయంగా ఎన్నికల సమయంలో పోరాడాలి.. ఇప్పుడు విమర్శలు అవసరం లేదు.. పార్టీని పటిష్టం చేయడం ముఖ్యం అనే ధోరణిలో గ్రామ గ్రామానికి వెళుతూ బీఆర్ఎస్ నేతల్లో మంచి ఉత్సాహాన్ని నింపుతూ వివాదాల జోలికి పోకుండా ముందుకు సాగుతుండడం ద్వారా ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేది రవీందర్ యాదవ్ అన్న చర్చ ప్రతి చోటా సాగుతోంది. కొంతమంది కార్యకర్తలు అభిమానులు అన్నను ఎమ్మెల్యేగా చూడాలి అంటూ సోషల్ మీడియాలో ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. దీన్నిబట్టి భారత రాష్ట్ర సమితిలో రవి యువసత్తా కనిపించే విధంగా తాజా పరిణామాలు దీనిని బలపరుస్తున్నాయి. దీనితో నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారింది.

## ప్రజలకు అందుబాటులో నిత్యావసర సరుకులు, తాజా కూరగాయలు

**సర్పంచ్ ఆర్. బాబు నాయక్**

**వెల్జర్లలో వారాంతపు సంత ప్రారంభం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెల్ జర్ల గ్రామంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన వారాంతపు సంతను గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ బుధవారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ సంత ప్రతి బుధవారం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు, కోరిక మేరకు గ్రామంలోనే వారాంతపు సంతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై కూరగాయల కోసం షాద్‌నగర్ పట్టణానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులు అందుబాటులోకి వస్తాయన్నారు. రైతులు తమ పొలాల్లో పండించిన కూరగాయలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా సంతలో విక్రయించుకోవచ్చని చెప్పారు. గతంలో కూరగాయల కోసం గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం పట్టణాల నుంచే ప్రజలు గ్రామాలకు వచ్చి కూరగాయలు కొనుగోలు చేసే




విధంగా స్థానికంగా మార్కెట్‌ను అభివృద్ధి చేయడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా సంత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ నాయకులు జయరాం రెడ్డి, కావాలి నర్సింహులు, అనిమి శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించుకోవడంతో రైతులకు మంచి ధర లభించడంతో పాటు వినియోగదారులకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో వెల్ జర్ల సంత చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన మార్కెట్ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి బుధవారం సంత నిర్వహించడం ద్వారా గ్రామ ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ దాస్య నాయక్, గ్రామ నాయకులు బాలరాజు గౌడ్, కావాలి జగన్, జాంగారి రవి, కటికెల తిరుపతి యాదవ్, దొడ్డి రవీందర్, కావాలి జంగయ్య, అనిమి గోపాల్ గౌడ్, కావాలి కె.వి. ఎం., అనిమి ఆంజనేయులు గౌడ్, వట్టెల అంజయ్య, తుప్పరి కుమార్, కావాలి బాల నర్సింహులు, రమేష్, తుప్పరి జెట్లి, కరణం ప్రభాకర్, హరీష్, వేముల్ నర్వా రాఘవేందర్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పవన్ కుమార్, రవి నాయక్, రమేష్, వెంకటయ్య, కావాలి లక్ష్మయ్య, లావణ్య దేవేందర్, దొడ్డి లక్ష్మి రవీందర్, ప్రవలిక మహేష్, చందర్ నాయక్, వడ్ల అనిత ఆచరి, తుప్పరి వనజ కుమార్‌తో పాటు గ్రామ యువకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న మృతదేహానికి చివరిసారిగా రాఖీ కట్టిన చెల్లెలు

- **కరెంట్ షాక్‌తో యువకుడు మృతి..**
- **హృదయ విదారకంగా రాఖీ కట్టిన చెల్లెలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** షాద్‌నగర్ పట్టణంలోని చటాన్‌పల్లిలో బుధవారం విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందాడు. చటాన్‌పల్లిలోని ఓ మటన్ షాపులో విద్యుత్ వైరు రిపేరు చేస్తుండగా జమాల్పూర్ నవీన్(యువకుడు)కు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. వెంటనే స్థానికులు అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు నవీన్ 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందులాల్‌కు దగ్గరి బంధువు కావడంతో వార్డులో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా, రాఖీ పండుగ సమీపిస్తున్న వేళ అన్నను కోల్పోయిన చెల్లెలు పూజిత చివరిసారిగా తన అన్న నవీన్ మృతదేహానికి రాఖీ కట్టింది. అన్నను ఇక ఎప్పటికీ చూడలేనన్న బాధతో కన్నీటి పర్యంతమైన పూజిత, తన అన్నకు రాఖీ కడుతున్న దృశ్యం అక్కడున్న వారిని తీవ్రంగా కలచివేసింది. ఈ హృదయ విదారక దృశ్యాన్ని చూసిన పలువురు కంటతడి పెట్టారు. రాఖీ పండుగ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని గుర్తు చేసే ఈ ఘటన, నవీన్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులను తీవ్ర విషాదంలో ముంచింది.

## స్వేచ్ఛ, మానవత్వం.. మహమ్మద్ ప్రవక్త మార్గం

**షాద్‌నగర్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు.. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** స్వేచ్ఛ, సమానత్వం, మానవత్వం మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాలని, ప్రతి ఒక్కరూ ఆ మార్గంలో పయనించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ మతమైనా మంచితనం, మానవత్వం, ఐక్యతనే బోధిస్తుందని, అలాంటి బోధనలతో సమాజాన్ని శాంతి మార్గంలో నడిపించిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు స్వార్థపరులు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో మహనీయుల బోధనలను పాటిస్తూ పరస్పర ప్రేమ, సోదరభావంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వమత సమానత్వమే దేశ ప్రగతికి బాటలు వేస్తుందని పేర్కొంటూ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. **150 మంది యువకుల రక్తదానం** మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం







నిర్వహించారు. సుమారు 150 మంది మైనారిటీ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. **ఫరూఖ్‌నగర్ వరకు భారీ ర్యాలీ** పండుగ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. పటేల్ రోడ్ జామా మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా ఫరూఖ్‌నగర్ వరకు కొనసాగింది. ఏసీపీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఖాజీ మొఖతదీర్, అజార్ హఫీజ్, జమ్మద్ ఖాన్, ఎంఐఎం గౌస్, కౌన్సిలర్ గౌస్ జానీ, ఏజాజ్, ఇర్ఫాన్ ఖాన్, ఇబ్రహీం, కబీర్, ఖదీర్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, డీలర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, సోదరభావానికి ప్రతీక మిలాద్-ఉన్-నబీ

**- మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** కొత్తూర్ మండలం జె.పి. దర్గాలో మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు మిలాద్–ఉన్–నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్గా నుంచి నిర్వహించిన మిలాద్–ఉన్–నబీ ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నడిచారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, దయ, సోదరభావం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మిలాద్–ఉన్–నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ళ యాదగిరి, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రవీందర్ నాయక్, నాయకులు తస్లీమ్, రవి, యాదగిరి, పాపయ్య యాదవ్, గోపి నాయక్, రాఘవేందర్, రాము నాయక్, మోహన్, మల్లేష్, ముఖీద్, హనుమంతు, సోమ్లా నాయక్, లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

**బీజేపీ ప్రభుత్వాల హయాంలోనే విమోచన దినోత్సవానికి అధికారిక గుర్తింపు**

**ఓటు బ్యాంకు రాజకీయాలతో**

**చరిత్రను వక్రీకరించొద్దు**

**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విమోచన కమిటీ కన్వీనర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ విమోచన కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, సభ్యులు కప్పర ప్రసాద్, సందీప్ సాయి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దమనకాండకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చరిత్రలో కీలక ఘట్టమన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ అనేక పోరాటాలు**

1998 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ అనేక పోరాటాలు నిర్వహించిందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.



మాజీ గవర్నర్లు సీహెచ్ విద్యాసాగర్ రావు, బండారు దత్తాత్రేయ, ప్రస్తుత త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తదితరుల నాయకత్వంలో వివిధ దశల్లో ఉద్యమాలు జరిగాయని చెప్పారు.విమోచన దినోత్సవం కోసం నిర్వహించిన ఆందోళనల్లో అనేక మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు లాఠీచార్జీలు, పోలీసుల దౌర్జన్యాలను ఎదుర్కొన్నారని, పలువురు కేసులు, శిక్షలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాకుండా జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహించడం ద్వారా చరిత్రను పక్కన పెట్టిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెప్టెంబర్



17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తూ విమోచన చరిత్రను విస్మరిస్తోందని ఆరోపించారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తెలంగాణ విమోచన చరిత్రను వక్రీకరించవద్దని ఆయన అన్నారు. ఎంఐఎం ఒత్తిళ్లకు తలొగ్గి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా ప్రభుత్వాలు వెనుకడుగు వేస్తున్నాయా? అని ప్రశ్నించారు. దారుస్సలాం ఆదేశాలు పాటిస్తారా? అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పాటిస్తారా? అని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నిలదీశారు.

**కర్ణాటక, మహారాష్ట్రలో అధికారికంగా ఉత్సవాలు**

హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న ప్రస్తుత కర్ణాటకలోని మూడు జిల్లాలు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాల్లో ఎన్నో ఏళ్లుగా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. కర్ణాటకలో 'కల్యాణ కర్ణాటక విమోచన దినోత్సవం', మహారాష్ట్రలో 'ముక్తి దివస్' పేరుతో కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు తెలంగాణలో మాత్రం విమోచన చరిత్రను అధికారికంగా గుర్తించడానికి ప్రభుత్వాలు ఎందుకు వెనుకాడుతున్నాయని ప్రశ్నించారు.

**కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోంది**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ విమోచన చరిత్రకు తగిన ప్రాధాన్యత ఇస్తోందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం చరిత్రను గౌరవిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందని ప్రశ్నించారు.

**వీరభైరాన్‌పల్లి అమరవీరులకు నివాళి**

తెలంగాణ విమోచన చరిత్రను గ్రామ గ్రామానికి తీసుకెళ్లేందుకు కమిటీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 27న వీరభైరాన్‌పల్లిలో రజాకార్ల దమనకాండకు బలైన అమరవీరులకు ఘన నివాళులు అర్పించనున్నట్లు చెప్పారు.వీరభైరాన్‌పల్లి ఘటన తెలంగాణ విమోచన పోరాటంలో రజాకార్ల దమనకాండకు నిదర్శనమని, అక్కడ ప్రాణత్యాగం చేసిన అమరవీరుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను మరుగున పడనివ్వకుండా, గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 17 వరకు తెలంగాణ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి విమోచన పోరాట చరిత్రపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలంగాణ విమోచన కమిటీ నాయకులు వెల్లడించారు.

---

## నెల్లికుదురులో నూతన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ ఎన్నికకు సన్నాహాలు

**● మాదిగ పల్లెల నుంచి యువత భారీగా తరలిరావాలిః పోలేపాక ప్రవీణ్ మాదిగ ● అమూల్య ప్రాంగణంలో రేపు నూతన మండల కమిటీ ఎన్నిక.. జిల్లా బాధ్యులు ముఖ్య అతిథులుగా హాజరు**



**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 26:** నెల్లికుదురు మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం మండల మాజీ అధ్యక్షులు తుల వెంకన్న మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల బాధ్యులు పోలేపాక ప్రవీణ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. రేపు నెల్లికుదురు మండల కేంద్రంలోని అమూల్య ప్రాంగణంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన మండల కమిటీల ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా బాధ్యులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీలను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. నెల్లికుదురు మండలంలోని ప్రతి గ్రామం నుంచి మాదిగ పల్లెల యువత, నాయకులు వందలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దండెంపల్లి సైదులు మాదిగ, హెచ్. రవి, హెచ్. అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

---

## ఉప్పరపల్లిలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ చేయూత

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శలు**

**ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటాం: డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 26:** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పలుస మౌనిక, ఆకుల వెంకటయ్య కుటుంబాలను డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ పరామర్శించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకున్న ఆమె బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ భూమిలో కూలి పనులకు వెళ్లిన పలుస మౌనిక గుండెపోటుకు గురై మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్న నేపథ్యంలో కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.4,000 నగదు, క్వింటా బియ్యం అందించారు. పిల్లల చదువుకు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఉమా మురళి



నాయక్ సూచించారు.అదేవిధంగా గుండెపోటుతో మృతి చెందిన ఆకుల వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి క్వింటా బియ్యం అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఉమా మురళి నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ఆయూబ్ ఖాన్, తరాల వీరేష్ యాదవ్, బధ్యనాయక్, బాలునాయక్, సామల నర్సయ్య, కత ప్రభాకర్, ప్రభావతి, చారి, నాగన్న, కళాధర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ, నూకల స్వర్ణలత, వచ్చే సాంబయ్య, వార్డు సభ్యులు జెనెగల అనిల్, పలుస పద్మ వెంకన్న, తండ సంపత్, యూత్ అధ్యక్షుడు తండా శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



---

## విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**● జీవో 97ను వెంటనే ఉపసంహరించి పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి ● పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై పెట్టిన కేసును బేషరతుగా కొట్టివేయాలి: నాగులపల్లి ఉప సర్పంచ్ సుమన్ గౌడ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు26:** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం.97ను వెంటనే ఉపసంహరించుకోవాలని నాగులపల్లి ఉపసర్పంచ్ సుమన్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలపై ప్రశ్నించడం, వారి భవిష్యత్తు కోసం అండగా నిలబడటం నేరమా అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలపై స్పందించిన బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై కేసులు నమోదు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు.ప్రజా సమస్యలపై గొంతెత్తే నాయకులు, కార్యకర్తలను పోలీసు కేసులతో భయపెట్టాలని ప్రభుత్వం చూస్తే బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా ప్రభుత్వం వెంటనే జీవో 97ను ఉపసంహరించి, పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసును బేషరతుగా కొట్టివేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సుమన్ గౌడ్ డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు.

---

## కోదాడలో సహాయ ఫౌండేషన్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**వృద్ధులకు ఓల్డ్ ఏజ్ హోమ్ & కేర్ టేకర్ సేవలు**

**ఆధార్ కార్డుతో వస్తే ఉద్యోగం గ్యారెంటీ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 26:** కోదాడలో శుక్రవారం సహాయ ఫౌండేషన్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ రఘు, డాక్టర్ నీలు తెలిపారు. ఈ బ్రాంచ్ ద్వారా వృద్ధుల కోసం ఓల్డ్ ఏజ్ హోమ్ సేవలతో పాటు కేర్ టేకర్ సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి నమ్మకమైన సంరక్షణ, సేవలు అందించడమే లక్ష్యమన్నారు. అలాగే ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఆధార్ కార్డుతో వస్తే ఉద్యోగం గ్యారెంటీగా కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు.

---

## రాఖీ పండుగ ఈరోజా? రేపా? 27, 28 తేదీలపై గందరగోళం

**● పౌర్ణమి తిథి వేళలతో మారిన లెక్కలు.. ఏ రోజు రాఖీ కట్టాలనే చర్చ**

**● అక్కాచెల్లెళ్ల చేతుల్లో రాఖీలు సిద్ధం.. పండుగ తేదీపై స్పష్టత కోసం ఎదురుచూపులు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 26:** అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ తేదీపై గందరగోళం నెలకొంది. ఆగస్టు 27న పండుగ జరుపుకోవాలా? లేక 28న రాఖీ కట్టాలా? అనే సందేహం ప్రజల్లో నెలకొంది. శ్రావణ పౌర్ణమి తిథి ప్రారంభం, ముగింపు సమయాలను పరిగణనలోకి తీసుకోవడంలో ఏర్పడిన తేడాలతో ఈ సందిగ్ధతకు కారణమైంది. దీంతో రాఖీలు, మిఠాయిలు కొనుగోలు చేసిన సోదరసోదరీమణులు పండుగ రోజుపై స్పష్టత కోసం పంచాంగాలను పరిశీలిస్తున్నారు.ఇదిలా ఉండగా, "ఈరోజే రాఖీనా.. రేపేనా?" అంటూ కుటుంబాల్లో చర్చ సాగుతోంది. పండుగ తేదీ విషయంలో స్థానిక పండితులు, ఆలయాల పంచాంగ సూచనలను అనుసరించడం మంచిదని పలువురు సూచిస్తున్నారు. తేదీపై గందరగోళం ఉన్నప్పటికీ.. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమకు, సోదరుడి రక్షణకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగపై మాత్రం ఉత్సాహం తగ్గలేదు. ఇప్పటికే మార్కెట్లలో రాఖీల కొనుగోళ్లతో సందడి నెలకొంది.

# జైస్వాల్‌నే కాదు వైభవ్‌ని కూడా శిక్షించాల్సిందే..



## టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

కొలంబోలో జరుగుతున్న 2వ టెస్ట్ తొలి రోజు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్, అసిత ఫెర్నాండో మధ్య జరిగిన వాగ్వాదం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్ 17వ ఓవర్లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత జైస్వాల్ అతడి వైపు వెళ్లగా ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది.

ఈ క్రమంలో ఫెర్నాండో తన తలను జైస్వాల్ వైపు కదిలించాడు. జైస్వాల్ కూడా ముందుకు వంగడంతో ఇద్దరి తలలు తాకాయి. ఘటనపై ఐసీసీ చర్యలు తీసుకుని ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఒక్కొక్కరికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మంజ్రేకర్ మాత్రం ఈ శిక్ష సరిపోదని అభిప్రాయపడ్డారు. మైదానంలో శారీరకంగా తాకడం వంటి ఘటనలకు కఠినమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన గత ఘటనను మంజ్రేకర్ ప్రస్తావించారు. ఈ ఏడాది జరిగిన ఏ జట్ల ట్రై-సిరీస్‌లో భారత్ ఏ తరపున ఆడిన వైభవ్.. శ్రీలంక ఏ ఆటగాళ్లతో ఘర్షణకు దిగిన ఘటనను ఆయన గుర్తుచేశారు. ఐసీసీ, బీసీసీఐ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంజ్రేకర్ కోరారు. యువ ఆటగాళ్లకు ఇటువంటి ప్రవర్తనను ఉపేక్షించడం సరైన సందేశం కాదని ఆయన పేర్కొన్నారు. ఎక్స్‌లో మంజ్రేకర్ స్పందిస్తూ ఐసీసీ, బీసీసీఐని ఉద్దేశించి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "వైభవ్ ఫర్ ఇండియా ఏ ఇటీవల.. ఇప్పుడు జైస్వాల్.. ఇలాంటి ప్రవర్తన నుంచి తప్పించుకునేలా చేస్తే, అదే ప్రవర్తనను మళ్లీ చేయడానికి వారికి అలవాటు పడేలా చేసినట్టే" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు క్రీడకు మంచిది కాదని, ఆటగాళ్ల భవిష్యత్తుపైనా ప్రభావం చూపొచ్చని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. శారీరక ఘర్షణలు జరిగినప్పుడు కఠినమైన శిక్షలు ఉండాలని ఆయన సూచించాడు. రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు జైస్వాల్ తన చర్యను సమర్థించుకున్నాడు. "అతను ఏం అన్నాడో మీకు తెలియకపోతే తీర్పు ఇవ్వొద్దు. ఎవరైనా హద్దు దాటితే వారికి తెలియజేయాలి. ఇది భారత్.. మేం పోరాడతాం, సమాధానం ఇస్తాం" అని చెప్పుకొచ్చాడు. జైస్వాల్, ఫెర్నాండోలకు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్లు పడినా, మంజ్రేకర్ మాత్రం మరింత కఠిన చర్యల అవసరాన్ని ముందుకు తెచ్చారు. వైభవ్ సూర్యవంశీ ఘటనను కలిపి చూస్తే, యువ ఆటగాళ్ల ప్రవర్తనపై క్రికెట్ బోర్డులు ఎలాంటి సందేశం ఇవ్వాలన్న ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది.

# గెలుపు ముంగిట భారత్!



- తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 290
- ఫాలో ఆన్ ఆడుతున్న శ్రీలంక
- 16 పరుగుల ఆధిక్యంలో శ్రీలంక
- సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది. అయితే వర్షం ముప్పు పొంచి ఉండటం టీమిండియాను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షం కరుణిస్తే విజయం భారత్ సొంతమవ్వనుంది. అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 89.4 ఓవర్లలో 290 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా(162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక చివరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ దక్కించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ(3/52), మానవ్ సుతార్(3/85) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్‌కు శ్రీలంక 25 పరుగులు మాత్రమే జోడించింది. ఈ టెస్ట్ విజయంపై ఫోకస్ పెట్టిన భారత్ వ్యూహాత్మకంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంకకు సిరాజ్ గట్టి షాకిచ్చాడు. లాహిరు ఉడానా(3)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పసిందు సూర్యబండార, కామిల్ మిశ్రా ఆచితూచి ఆడారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జడేజా విడదీసాడు. కామిల్ మిశ్రా(32)ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి కామిందు మెండిస్ రాగా.. శ్రీలంక 83/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో శ్రీలంక ఆధిపత్యం చెలాయించింది. సూర్య బండార, కామిందు మెండీస్ ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ..భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. పసిందు సూర్యబండార 78 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. కామిందు మెండీస్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 115 పరుగుల భారీ భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌తో కామిందు మెండిస్‌ను పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో ప్రసిధ్ కృష్ణ మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా క్రీజులోకి రాగా.. శ్రీలంక 199/3 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బౌలర్లు నిప్పులు చెరిగారు. ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా(23)తో పాటు సెంచరీ దిశగా సాగిన పసిందు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92)ను మానవ్ సుతార్ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లాను సరాన్ష్ జైన్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. సోనాల్ దినుషా, కేశర నువాంత మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.

# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

- సెప్టెంబర్ 18న టీమ్‌ఇండియా మహిళలు మొదటి మ్యాచ్




2026 ఆసియా గేమ్స్ నుంచి అదిరే అప్డేట్ వచ్చింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ గేమ్స్?లో క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ముందుగా మహిళల జట్ల మధ్య పోటీలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పురుషుల కాంపిటీషన్ ఉండనుంది. ఈ మ్యాచ్‌లన్నింటినీ జపాన్‌లోని కొరోగి అథ్లెటిక్ పార్క్‌లో నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్ పోటీల్లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, థాయ్‌లాండ్ జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న షురూ కానుండగా, టీమ్‌ఇండియా మహిళలు తమ మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 18న ఆడనుంది. ఈ మ్యాచ్ జపాన్‌తో జరగనుంది.ఆ తర్వాత 20, 22 తేదీల్లోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 22న జరుగుతుంది, అలాగే కాంస్య పతక పోరు కూడా అదే రోజు ఉంటుంది. ఈ పోటీల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. గత సీజన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన టీమ్‌ఇండియా మరోసారి అదే ప్రదర్శనను రిపీట్ చేయాలని ఆశిస్తోంది. పురుషుల క్రికెట్ పోటీల్లో భారత్‌తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు టోర్నమెంట్‌లో నేరుగా అర్హత సాధించాయి. ఈ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడుతాయి. మరోవైపు, ఆఫ్ఘానిస్థాన్, జపాన్, నేపాల్ టీమ్స్‌ను 'గ్రూప్ -సీ'లో ఉంచారు. హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్ జట్లను 'గ్రూప్ డీ'లో చేర్చారు. ఈ గ్రూపులలో విజేతలుగా నిలిచిన జట్లు, క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న జట్లతో తలపడతాయి. గ్రూప్ స్టేజ్‌లో ఓడిపోయిన జట్లు పోటీ నుంచి నిష్క్రమిస్తాయి. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ ఏ, గ్రూప్ బీలోని జట్లు పోటీపడతాయి. ఆ తర్వాత భారత 28న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే అది క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కాబట్టి ప్రత్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అయితే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్‌ఇండియా ఈ పోటీలో ఆడనుంది. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# టాప్ లేపిన మిచెల్ స్టార్క్, రిషభ్ పంత్!

- ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ దుమ్మురేపాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను వెనక్కినెట్టి మిచెల్ స్టార్క్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మిచెల్ స్టార్క్ 872 పాయింట్లతో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. జస్‌ప్రీత్ బుమ్రా(862), మ్యాట్ హెన్రీ(861) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్(807) ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని నాలుగో స్థానంలో నిలిచాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగాడు. రెండో టెస్ట్‌లో 10 వికెట్లు పడగొట్టిన స్టార్క్.. రెండు స్థానాలు ఎగబాకి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మిచెల్ స్టార్క్ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఫస్ట్ బాల్‌కే మిచెల్ స్టార్క్ వికెట్ పడగొట్టాడు. బ్యాటింగ్ విభాగంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ తమ ర్యాంకులను మెరుగుపర్చుకున్నారు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఈ ఇద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ తృటిలో శతకాన్ని చేజార్చుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రదర్శనతో రిషభ్ పంత్(711) ఆరు స్థానాలు ఎగబాకి టాప్-10లోకి వచ్చి 8వ ర్యాంకు అందుకోగా.. కేఎల్ రాహుల్ ఐదు స్థానాలు మెరుగుపర్చుకొని 30వ స్థానంలో నిలిచాడు. మరోవైపు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయిన శుభ్‌మన్ గిల్(711)8వ స్థానానికి పడిపోయాడు. రెండు టెస్ట్‌ల్లో విఫలమైన యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారాడు. ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్(874), జో రూట్(850), స్టీవ్ స్మిత్(840), ట్రావిస్ హెడ్(811), టెంబా బవుమా(775) టాప్-5 ర్యాంకుల్లో కొనసాగుతున్నారు. బెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా(428)తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. శ్రీలంకతో తొలి టెస్ట్‌లో జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.



# సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చెమటోడుస్తున్న ప్లేయర్లు



టీమిండియా అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. గాయాలు, రిహాబిలిటేషన్ కారణంగా జట్టుకు దూరంగా ఉన్న టీమిండియా పరిమిత ఓవర్ల స్టార్ ఆటగాళ్లు తిరిగి పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు కఠోరంగా శ్రమిస్తున్నారు. ప్రస్తుతం, భారత్, శ్రీలంక జట్ల మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతుండగా.. మరోవైపు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్లేయర్లు వర్కౌట్లు చేస్తూ రీ-ఎంట్రీకి సిద్ధమవుతున్నారు. బెంగళూరులోని వర్కౌట్స్, ట్రైనింగ్ సెషన్లకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టగా.. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన గాయం నుంచి వేగంగా కోలుకుంటూ పునరావాస శిక్షణ పొందుతున్నాడు. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, యంగ్ పేసర్ హర్షిత్ రాణా, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, ఆల్‌రౌండర్ శివమ్ దూబే, స్పిన్నర్ రవి బిష్ణోయ్, సూర్యాంశ్ షెడ్గేలు ఒకే చోట తీవ్రంగా సాధన చేస్తున్నారు. ఈ ప్లేయర్ల ఫోకస్ అంతా రాబోయే ద్వైపాక్షిక సిరీస్‌లపైనే ఉంది. సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న 3 మ్యాచ్ ల టీ20 అంతర్జాతీయ సిరీస్ సమయానికి ఈ వైట్-బాల్ స్టార్లు పూర్తి ఫిట్నెస్ సాధించాలని చూస్తున్నారు. ఆ తర్వాత అక్టోబర్ లో వెస్టిండీస్ జట్టుతో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ కు ఈ కీలక ఆటగాళ్లందరూ భారత జట్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇటీవల ఆటగాళ్లకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇవ్వడం, గాయాల నిర్వహణపై కొన్ని ఆరోపణలు తలెత్తిన నేపథ్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియా సమావేశంలో మాట్లాడి క్లారిటీ ఇచ్చారు. ఎంపిక ప్రక్రియలో, ఆటగాళ్ల ఫిట్‌నెస్ నివేదికలలో పూర్తి పారదర్శకత ఉంటుందని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఒకవేళ ఆటగాడు మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ నిరూపించుకోకపోతే మరికరిని ఎంపిక చేస్తారని అర్థం. తాము నిందలు వేసేందుకు ఇష్టపడమని.. ప్లేయర్లు కోలుకునే పురోగతిని ప్రతి దశలో పర్యవేక్షిస్తూ సెలెక్షన్ కమిటీకి నివేదిస్తామని వీవీఎస్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మొత్తానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో స్టార్ ప్లేయర్ల కఠోర శ్రమ చూస్తుంటే.. త్వరలోనే భారత వైట్-బాల్ జట్టు పూర్తి బలంతో మైదానంలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది.

# 'టాక్సిక్' దూకుడు..

## మధ్యాహ్నానికే 'ధురంధర్'ను దాటేసిన యశ్ మూవీ

యశ్ నటించిన 'టాక్సిక్'కు ఆరంభంలో ఎదురైన విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ నేడు బాక్సాఫీసు ప్రభంజనానికి ఏమాత్రం అడ్డుకాలేదు. బుధవారం ఉదయం నుంచే సినిమా థియేటర్ల వద్ద సందడి కనిపించింది. మధ్యాహ్నానికి ముందే రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్' తొలిరోజు భారత్‌లో నెట్ వసూళ్లను 'టాక్సిక్' దాటేసింది.

ఓనం సెలవును టార్గెట్ చేస్తూ 'టాక్సిక్' ప్రేక్షకుల ముందుకొచ్చింది. సినిమా హింస, రొమాంటిక్ సన్నివేశాలపై విడుదలకు ముందు చర్చ జరిగినా ప్రేక్షకుల స్పందన మాత్రం బలంగా కనిపించింది. ఉదయం షోలకే పలు ప్రాంతాల్లో థియేటర్లు కళకళలాడాయి.

'సాక్‌నిల్క్' లెక్కల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.40 గంటలకు 'టాక్సిక్' ఇండియా నెట్ వసూళ్లు రూ.31.76 కోట్లకు చేరాయి. 9,003 షోల ద్వారా ఈ మొత్తం వచ్చింది. ఇండియా గ్రాస్ రూ.37.48 కోట్లుగా నమోదైంది.

కన్నడ 2డీ వెర్షన్ 77.69 శాతం ఆక్యుపెన్సీతో ముందుంది. తెలుగు వెర్షన్ 57.08 శాతం, తమిళం 45.25 శాతం, మలయాళం 40.13 శాతం, హిందీ




37.85 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేశాయి. రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' తొలిరోజు ఇండియాలో రూ.28.60 కోట్ల నెట్, రూ.33.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. 'టాక్సిక్' ఉదయం షోలతోనే ఆ మార్కును అధిగమించింది.

యశ్ 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.100–120 కోట్ల వసూళ్లు సాధించొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఆ స్థాయికి చేరితే అతిపెద్ద ఇండియన్ ఓపెనర్లలో ఒకటిగా నిలుస్తుంది. రూ.100 కోట్ల మార్కును దాటితే 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత ఆ ఘనత సాధించిన రెండో కన్నడ చిత్రంగా నిలుస్తుంది.




# గర్భంతోనూ జిమ్‌లో సమంత.

గర్భధారణ సమయంలో తన ఫిట్‌నెస్ రొటీన్ ఎలా మారిందో నటి సమంత వెల్లడించింది. జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఇన్నాళ్లూ శరీరాన్ని మరింతగా శ్రమ పెట్టేలా శిక్షణ తీసుకున్నానని.. ఇప్పుడు శరీరం చెప్పేది వినడం నేర్చుకుంటున్నానని తెలిపింది.

సమంత ఎన్నో ఏళ్లుగా శక్తిని పెంచే వ్యాయామాలు చేస్తున్నట్లు చెప్పింది. గర్భధారణ సమయంలోనూ వ్యాయామం కొనసాగించేందుకు వైద్యుడి అనుమతి తీసుకున్నానని తెలిపింది. తన ట్రైనర్‌కు గర్భధారణ సమయంలో వ్యాయామాలపై ప్రత్యేక శిక్షణ ఉందని వెల్లడించింది. తన శరీరం, గత అనుభవం, గర్భధారణ పరిస్థితికి తగ్గట్టుగా వర్కౌట్స్‌లో మార్పులు చేసినట్లు వివరించింది.

ప్రతి ఒక్కరి గర్భధారణ ఒకేలా ఉండదని సమంత చెప్పింది. తన వర్కౌట్స్‌ను ఇతరులు అనుసరించొద్దని సూచించింది. వ్యాయామం చేసే ముందు వైద్యుడిని సంప్రదించాలని.. నిపుణులైన ట్రైనర్ సాయం తీసుకోవాలని కోరింది..తాను పంచుకున్న వీడియోలో ఛాతీకి సంబంధించిన వ్యాయామం చేసింది. అయితే గతంలోలా ఎక్కువ బరువు ఎత్తడంపై కాకుండా.. శరీరం ఇచ్చే సంకేతాలను గమనించడంపైనే ఇప్పుడు దృష్టి పెట్టినట్లు చెప్పింది. కొన్ని రోజులు వ్యాయామాన్ని తగ్గిస్తున్నానని తెలిపింది.

కొన్ని రోజులైతే వర్కౌట్ మొత్తం నేలపై పడుకోవడంతోనే పూర్తవుతోందని సమంత సరదాగా వ్యాఖ్యానించింది. ఇన్నేళ్లుగా తన శరీరాన్ని మరింత పని చేయడానికి సిద్ధం చేశానని.. ఇప్పుడు తక్కువ పని చేయమని శరీరం అడిగినప్పుడు దాన్ని గౌరవించడం నేర్చుకుంటున్నానని పేర్కొంది.

చిన్న ప్రాణాన్ని మోస్తున్న సమయంలో లక్ష్యాలు కూడా మారిపోతాయని సమంత అభిప్రాయపడింది. తన శరీరం ఇప్పటివరకు చేసిన పనుల్లో ఇదే అత్యంత బలమైన పని కావచ్చని పేర్కొంది. సమంత 2026 జూన్‌లో తన గర్భధారణ విషయాన్ని బహిరంగంగా వెల్లడించింది. భర్త రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించింది.



# యంగ్ హీరోల కొత్త ట్రెండ్‌లోకి కార్తికేయ!

టాలీవుడ్‌లో హీరోలు కేవలం యాక్టింగ్‌కే రిమితం కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంటి విభాగాల్లోనూ తమదైన ముద్ర వేయాలని చూస్తున్న ట్రెండ్ క్రమంగా బలపడుతోంది. ఒకప్పుడు హీరోగా కెరీర్‌లో సెటిలైన తర్వాతే డైరెక్షన్ వైపు అడుగులు పడేవి. కానీ ఇప్పుడు యంగ్ హీరోలు తమకు నచ్చిన కథలను తామే చెప్పాలనే ఆలోచనతో కెమెరా వెనక్కి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ మారుతున్న ట్రెండ్‌లో ఇప్పుడు కార్తికేయ కూడా చేరబోతున్నారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కార్తికేయ, ఇకపై కేవలం హీరోగా మాత్రమే కాకుండా సినిమా మేకింగ్‌లోని ఇతర విభాగాలపైనా దృష్టి పెట్టబోతున్నారనే డిస్కషన్ మొదలైంది. ముఖ్యంగా కథను సెలెక్ట్ చేసుకోవడం నుంచి దాన్ని తెరపైకి తీసుకురావడం వరకు మొత్తం క్రియేటివ్ రెస్పాన్సిబులిటీ తీసుకోవాలనే ఆలోచన యంగ్ హీరోల్లో పెరుగుతున్న నేపథ్యంలో కార్తికేయ డెసిషన్ కూడా అదే దిశలో కనిపిస్తోంది. ఇప్పటికే టాలీవుడ్‌లో నటుల నుంచి డైరెక్టర్లుగా మారిన ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఎన్టీఆర్, కృష్ణ, విజయ నిర్మల వంటి దిగ్గజాల నుంచి అవసరాల శ్రీనివాస్, విశ్వక్‌సేన్ వంటి సమకాలీన నటుల వరకు పలువురు యాక్టింగ్‌తో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే ప్రస్తుత తరం హీరోలలో ఈ ఆలోచనకు మరో కొత్త కోణం కనిపిస్తోంది. తమ మార్కెట్‌కు తగ్గ కథ కోసం ఎదురు చూడటం కంటే, తమకు నమ్మకం ఉన్న కథను తామే డెవలప్ చేసి ఆడియన్స్ ముందుకు తీసుకురావాలనే ప్రయత్నం పెరుగుతోంది. దీనికి మరిన్ని ఎగ్జాంపుల్స్ కూడా కనిపిస్తున్నాయి. ఆల్రెడీ కిరణ్ అబ్బవరం డైరెక్టర్ గా మారి సినిమా చేస్తుండగా, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కూడా ఇదే బాటలో వెళ్తూ, తన స్వీయ దర్శకత్వంలో నటిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాల నటనా ప్రయాణం తర్వాత రామ్ డైరెక్షన్ లోకి అడుగుపెడుతున్నారు. యాక్టర్ గా సంపాదించిన ఎక్స్‌పీరియెన్స్‌ను ఇప్పుడు డైరెక్టర్ గా ఉపయోగించుకోవాలనే ప్రయత్నం ఈ మారుతున్న ఆలోచనా విధానానికి అద్దం పడుతోంది.

# కృతి సనన్ డ్రెస్‌పై దుమారం..

## రాఖీ యాడ్ ను వెనక్కి తీసుకున్న జ్యువెల్లరీ బ్రాండ్



ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'జీవ' తన రక్షాబంధన్ వాణిజ్య ప్రకటనను అన్ని మీడియా వేదికల నుంచి ఉపసంహరించుకుంది. బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఈ యాడ్‌లో ఆమె ధరించిన దుస్తులు, ప్రచార కాన్సెప్ట్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వివాదంపై 'జీవ' బుధవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని సంస్థ పేర్కొంది. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడంతో పాటు, పెంపుడు జంతువులతోనూ ఆ అనుబంధాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ప్రచారాన్ని రూపొందించినట్లు వివరించింది. అయితే, ఇది అనుకోకుండా కొందరి మనోభావాలను దెబ్బతీసిందని అంగీకరించింది. అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది.సుమారు 36 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో కృతి సనన్, బ్రాలెట్ తరహా బ్లౌజ్‌తో కూడిన ఇండో–వెస్ట్రన్ దుస్తుల్లో కనిపించారు. తన సోదరుడికి, ఒక పెంపుడు శునకానికి ఆమె రాఖీ కడుతున్నట్లు అందులో చూపించారు. ఆమె వస్త్రధారణతో పాటు, రక్షాబంధన్ సంప్రదాయంలో పెంపుడు జంతువును భాగం చేయడంపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.ఈ ప్రకటనపై నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శలు గుప్పించారు. 'లోదుస్తులు ధరించి సోదరుడికి రాఖీ కడతారా?' అని ప్రశ్నిస్తూ, ఇది ఉద్దేశపూర్వకంగా అసభ్యంగా ఉందని వ్యాఖ్యానించారు. నెటిజన్ల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో, సదరు జ్యువెల్లరీ బ్రాండ్ ఈ ప్రకటనను వెనక్కి తీసుకుంది.

# గోల్డెన్ గ్లోబ్ అవార్డును పగలగొట్టి అబద్ధం చెప్పా: ఇయాన్ మెక్‌కెల్లెన్



దిగ్గజ నటుడు సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్ తన కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు సంబంధించి తాను చెప్పిన ఒక అబద్ధాన్ని తాజాగా వెల్లడించారు. ప్రమాదవశాత్తు ఆ పురస్కారం మెమెంటో విరిగిపోవడంతో, అది కనిపించడం లేదని నిర్వాహకులకు అబద్ధం చెప్పినట్లు ఆయన అంగీకరించారు. 1997లో "రస్పుటిన్: డార్క్ సర్వెంట్ ఆఫ్ డెస్టినీ" చిత్రంలో అద్భుత నటనకు గానూ మెక్‌కెల్లెన్ ఉత్తమ సహాయ నటుడిగా గోల్డెన్ గ్లోబ్ అవార్డును దక్కించుకున్నారు. త్వరలో ప్రసారం కానున్న 'టీ విత్ జూడీ డెంజ్ ఫీచరింగ్ సర్ ఇయాన్ మెక్‌కెల్లెన్' అనే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది."ఆ గోల్డెన్ గ్లోబ్ ప్రతిమను ఎలా తయారు చేశారో తెలుసుకోవాలనే కుతూహలంతో దాని కింద ఉన్న ఒక స్క్రూను విప్పాను. వెంటనే ఆ పురస్కారం ముక్కలైపోయింది. దాన్ని నేను తిరిగి అమర్చలేకపోయాను. అదే సమయంలో నా పేరును ఆ ప్రతిమపై చెక్కడం కోసం దానిని తిరిగి పంపాలని నిర్వాహకులు కోరారు. దాంతో అది కనిపించడం లేదని వారికి అబద్ధం చెప్పాల్సి వచ్చింది" అని మెక్‌కెల్లన్ వివరించారు.మెక్‌కెల్లెన్ తన సుదీర్ఘ కెరీర్‌లో అందుకున్న ఏకైక గోల్డెన్ గ్లోబ్ పురస్కారం ఇదే కావడం విశేషం. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మరో ప్రముఖ నటి డేమ్ జూడీ డెంజ్ కూడా తన ఆస్కార్ అవార్డుకు సంబంధించిన ఒక పొరపాటును పంచుకున్నారు. స్కై ఆర్ట్స్ ఛానల్‌లో ఈ కార్యక్రమం త్వరలో ప్రసారం కానుంది.



# నా అంత సాధించాక మాట్లాడండి..

## శత్రువులకు క్వీన్ మాస్ వార్నింగ్!

నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తనపై విమర్శలు గుప్పిస్తున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం స్టిల్ ఫోటోగ్రాఫర్లతో మాట్లాడిన కంగన .. కెరీర్‌లో ఎలాంటి విజయం సాధించని వారు తనకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తోటి నటీనటులు, ప్రముఖులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆశుతోష్ రాణా, సోనూ సూద్, రాఖీ సావంత్, తాప్సీ పన్నులను పేరుపేరునా ప్రస్తావిస్తూ కంగనా అసహనం వ్యక్తం చేశారు. నన్ను కుక్కలా మొరుగుతానని ఆశుతోష్ రాణా అంటారు. ఎలా నడుచుకోవాలో నేర్చుకోవాలని సోనూ సూద్ సలహాలు ఇస్తారు. రాఖీ సావంత్ నా వ్యక్తిత్వాన్ని ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తుంది. ఇక తాప్సీ పన్ను అయితే నా తల్లిదండ్రులు.. నా పెంపకం.. నా నేపథ్యాన్ని వరుసగా అవమానిస్తూనే ఉంది! అని కంగనా మండిపడ్డారు తమ కెరీర్‌లో తాను సాధించిన విజయంలో కనీసం 1 శాతం కూడా సాధించలేని వారి ఉచిత సలహాలు వినేందుకు తాను సిద్ధంగా లేనని కంగనా స్పష్టం చేశారు. నా లైఫ్‌లో నేను సాధించిన విజయంలో ఒక శాతం కూడా సాధించని వారి జ్ఞానాన్ని నేను వినను. పరిశ్రమలో విఫలమై.. ఆదరణ లేని కొందరు వ్యక్తులు ఎప్పుడూ నన్ను తిడుతూనే ఉంటారు. వారు మీడియా దృష్టిని ఆకర్షించడానికే ఇదంతా చేస్తున్నారు. ముందు నా స్థాయికి ఎదగండి.. ఆ తర్వాత మాట్లాడండి. నాకంటే ఎక్కువ విజయం సాధించిన వారు చెబితేనే నేను వింటాను.. ఇక సహించేది లేదు! అని వ్యాఖ్యానించారు.జెన్ జెడ్ .జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనలపై కంగనా చేసిన కామెంట్లు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కొంతమంది యువకులను, మహిళలను –జనరేషన్ గట్టర్– అని కంగనా సంబోధించడాన్ని సోనూ సూద్ తప్పుపట్టారు. అదేవిధంగా తాప్సీతోనూ కంగనకు పాత విభేదాలు మళ్లీ మొదలయ్యాయి. గతంలో 2014లోనే భారత్‌కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని కంగనా అన్న మాటలపై రాఖీ సావంత్ పంచ్ లు విసిరారు.